191) శుద్ధవసంతం/రాగమాలిక

ప॥ దీనరక్షకు డఖిలవినుతుడు దేవదేవుడు రాముడు।
జానకీపతి గొలువుడీ ఘనసమరవిజయుడు రాముడు॥

చ॥ హరునితారకబ్రహ్మమంత్రమై యమరినయర్థము రాముడు।
సురల గాచి యసురల వడచినసూర్యకులజుడు రాముడు।
సరయువందును ముక్తిచూరలు జనుల కొసగెను రాముడు।
హరియై యీతడు హరియెంచుల కాదిపురుషుడు రాముడు॥

చ॥ మునులరుషులకు నభయమొసగిన మూలమూరితి రాముడు।
మనసులోపల బరమయోగులు మరుగుతేజము రాముడు।
పనిచి మీదటిబ్రహ్మపట్టము బంటు కొసగెను రాముడు।
మనుజవేషముతోడ నగజకు మంత్రమాయను రాముడు॥

చ॥ బలిమి మించినదైవికముతో భక్తసులభుడు రాముడు।
నిలిచి తనసరిలేనివేలుపు నిగమవంద్యుడు రాముడు।
మెలుపు శ్రీవేంకటగిరీంద్రముమీదిదేవుడు రాముడు।
వెలసె వావిలిపాటిలోపలివీరవిజయుడు రాముడు॥